# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శనివారం

31.01.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి




# గ్లోబల్ వర్క్ ఫోర్స్‌గా తెలంగాణ యువత




- స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టి
- ఆర్థిక వ్యవస్థను శాసించేది నైపుణ్యమే
- 'ఫీస్టా 2026' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ యువతను ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి అవసరాలకు అనుగుణంగా 'గ్లోబల్ వర్క్ ఫోర్స్'గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ దిశగా యువతలో నైపుణ్యాలను పెంపొందిం చేందుకు స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారిం చామన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఇంటెలిజెంట్ అండ్ ఎవాల్వ్ స్ట్రాటజీస్ ఇన్ టాలెంట్ ఆక్విజిషన్(ఫీస్టా) 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థ గమనాన్ని శాసించేది మూలధనం కాదని, నైపుణ్యం మాత్రమేనన్నారు.

ముగిసిన మున్సిపోల్స్

## నామినేషన్‌ల గడువు

- నేడు అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన
- ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు
- ఫిబ్రవరి 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్
- ఫిబ్రవరి 13న ఫలితాల వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినే షన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామి నేషన్లు దాఖలయ్యా యి. శుక్రవారం సాయంత్రం 5 గంట లకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమ తించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగు తుంది.నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11 న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొ త్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నా రు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిం చనున్నారు.

## మేడారం.. జనం..జనం


సమ్మక్క తల్లి రాకతో పెరిగిన భక్తుల దర్శనాలు




## అల్కరాజ్ వర్సెస్ జొకోవిచ్

ఫైనల్‌లో అమీతుమీకి సిద్ధం

సెమీస్‌లో ఓడిన జ్వెరెవ్, సిన్నర్



# మరోసారి కేసీఆర్‌కు నోటీసులు

రేపే విచారణకు హాజరుకావాలని అధికారుల ఆదేశాలు

నందినగర్‌లో విచారిస్తామని సిట్ వెల్లడి



**ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ అధికారులు మరోసారి నోటీసులు పంపారు**

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ అధికారులు మరోసారి నోటీసులు పంపారు. మున్సిపల్ ఎన్నికలు అభ్యర్థు లను ఖరారు చేసే పనిలో బిజీగా ఉన్నానని లేఖ రాయడంతో శుక్రవారం విచారణను వాయిదా వేసిన అధికారులు నందినగర్‌లోని నివాసంలో శు క్రవారం నోటీసులను అంటించి వెళ్లారు. ఫిబ్రవరి 1వ తేదీ(ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరుపుతామని పేర్కొన్నారు. ఇకపై ఏ నోటీసులైనా ఎర్రవల్లికే పంపాలని, 65 ఏళ్లు పైబడి నందున సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం తాను పోలీస్ స్టేషన్‌కు రానని, ఉన్నచోటనే తనను విచా రించాలని కేసీఆర్ చేసిన వినతిని అధికారులు తిరస్కరించారు. నందిన గర్‌లోని నివా సంలో శుక్రవారం అధికారులు నోటీసులను అంటించి వెళ్లా రు. ఫిబ్రవరి 1వ తేదీ(ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరుపుతామని పేర్కొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతి



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రవి గుప్తా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, ఈవో ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బొమ్మకంటి రాజయ్య గుప్తా, బుస గంగాధర్ గుప్తా, చకినం మధు గుప్తా, గంప నాగేంద్రం గుప్తా, గంప అంజయ్య గుప్తా, బొమ్మకంటి భాస్కర్ గుప్తా, రాజు గుప్తా, బొమ్మకంటి అశోక్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు బందారి బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, ప్రముఖ ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, మెగి నర్సయ్య, గుర్రపు రాములు, నవాబు, వార్డు సభ్యులు శ్యామ మంజుల, అంతేర్పుల గోపాల్, చెన్నయ్య, దోసుకుల రామచంద్రం, మల్లారం మానస రాజేందర్ రెడ్డి, గరిపెల్లి అశోక్ గుప్తా తదితరులు పాల్గొని గాంధీజీ చేసిన సేవలను స్మరించారు.

# అక్రమ నగదు పట్టివేత



**వాస్తవం : వేములవాడ**

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అధిక నగదు తరలిస్తుండగా శుక్రవారం అధికారులు పట్టుకున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రగుడు వద్ద ఉన్న ఎస్ ఎస్ టి బృందం చెక్‌పోస్ట్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా టి జి 23 ఎ 1524 నంబర్ కారును పోలీస్ బృందం ఆపి తనిఖీ చేయగా, వేములవాడ పట్టణానికి చెందిన కార్ డ్రైవర్, యజమాని గణాచారి సాంబాశివ్ కారులో లెక్కలలో లేని. అనుమానాస్పదమైన నగదు ఇరవై లక్షలు మాత్రమే తీసుకెళ్తున్నట్లు గుర్తించారు.ఆ నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు చట్టపరమైన విధానాల ప్రకారం, ఎస్ఎస్టి బృంద ఇన్‌చార్జ్ జి ఆనంద్, ఏపీఆర్ఓ సమక్షంలో మధ్యవర్తుల పంచనామా సాక్షుల సమక్షంలో స్వాధీనం చేశారు. ఆ నగదు యొక్క మూలం ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకు నేందుకు తదుపరి విచారణ దర్యాప్తు కొనసాగుతోందని సిరిసిల్ల టౌన్ సిఐ కె కృష్ణ తెలిపారు.

# అప్రమత్తంగా వాహనాలను తనిఖీ చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సంకెపల్లి, శాత్రాజుపల్లి, కోనాయపల్లి ఎస్ఎస్ టి చెక్ పోస్టుల తనిఖీలు**

**వాస్తవం : వేములవాడ**





మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మున్సిపల్ పరిధిలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న సంకెపల్లి, జగిత్యాల రోడ్డులో ఉన్న శాత్రాజుపల్లి, కోరుట్ల రోడ్డులో కోనాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, తరలింపకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటి వరకు తనిఖీ చేసిన వాహనాల వివరాలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు ఉన్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. వాహనాల తనిఖీ ప్రక్రియ కట్టుదిట్టంగా చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ తనిఖీల్లో తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడకండ్ల కెనాల్ వద్ద

# నీటి విడుదల పట్ల హర్షం

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**



**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఎన్సి శివ చరణ్ తేజ, సంబంధిత అధికారుల దృష్టికితేగా, శుక్రవారం కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి వెంటనే విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా నర్సారెడ్డి స్పష్టం చేశారు. అయితే రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలెదుర్కొంటున్న కష్టాలకు

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కారణం



**వాస్తవం:చెన్నూర్ ఆర్సి**

సిపిఎం మొదటి మహాసభ సర్వాయిపేటలో ఎర్మ పున్నం అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కార్మికులు వర్గాలకు, పేదలు, మధ్యతరగతి ప్రజల కోసం అనిక పోరాటాలు చేసిన చరిత్ర ఎర్ర జెండాదే. పోడు భూముల కోసం, ఆదివాసి హక్కు పత్రాలు కోసం, కుల దురంకార హత్యలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఎర్రజెండాదే. విద్యార్థులు, యువత, పేద కార్మిక, కర్షక, మహిళల కోసం, రైతుల కోసం పోరాటాలు చేసేది చేస్తున్నది ఎర్రజెండా ఎర్రజెండా వైపు యువత ప్రజలు కార్మికులు ఆకర్షితులు అవుతున్నారని, రాబోయే రోజుల్లో కోటపల్లి మండల్లో ఎర్ర జెండా ఎగిరేస్తామని అన్నారు. మండలంలో ఈ సమస్య ఉన్న ఎర్రజెండా తోనే సాధ్యమని కాబట్టి ఎర్రజెండా వస్తేనే ప్రజల బతుకులు మారుతాయి ఇప్పుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనికరం అశోక్, బోడెంకి చందు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కావేరి రవి,సునీత, సుమలత, అనిల్, కుమార్, రవీందర్, మడె లక్ష్మి, సందీప్, సమ్మయ్య, తిరుపతి పాల్గొన్నారు.



# గ్లోబల్ వర్క్ ఫోర్స్‌గా తెలంగాణ యువత




- స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టి
- ఆర్థిక వ్యవస్థను శాసించేది నైపుణ్యమే
- 'ఫీస్టా 2026' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ యువతను ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి అవసరాలకు అనుగుణంగా 'గ్లోబల్ వర్క్ ఫోర్స్'గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ దిశగా యువతలో నైపుణ్యాలను పెంపొందిం చేందుకు స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారిం చామన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఇంటెలిజెంట్ అండ్ ఎవాల్వ్ స్ట్రాటజీస్ ఇన్ టాలెంట్ ఆక్విజిషన్(ఫీస్టా) 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థ గమనాన్ని శాసించేది మూలధనం కాదని, నైపుణ్యం మాత్రమేనన్నారు.

**వాస్తవం : హైదరాబాద్:** తెలంగాణ యువతను ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి అవసరాలకు అనుగుణంగా 'గ్లోబల్ వర్క్ ఫోర్స్' గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ దిశగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఇంటెలిజెంట్ అండ్ ఎవాల్వ్ స్ట్రాటజీస్ ఇన్ టాలెంట్ ఆక్విజిషన్(ఫీస్టా) 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థ గమనాన్ని శాసించేది మూలధనం కాదని, నైపుణ్యం మాత్రమేనన్నారు. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్న చోటే ప్రతిభ నిలుస్తుందని, అదే వృద్ధికి అసలైన ప్రాతిపదిక అన్నారు. భారత వృద్ధి రేటు సుమారు 7 శాతం వరకు ఉండొచ్చని తాజాగా విడుదలైన కేంద్ర ఆర్థిక సర్వే అంచనా వేసిందన్నారు. ఇది శుభపరిణామని, అయితే... ఈ వృద్ధిని నిలబెట్టు కోవాలంటే కేవలం బడ్జెట్ కేటాయింపులు సరిపోవని, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. కృత్రిమ మేధపై ఆధారపడటం కంటే, దానిని సమర్థవంతంగా వాడుకునేలా సంస్థలు రూపాంతరం చెందాలని, లేకపోతే... దీర్ఘకాలంలో సవాళ్లు ఎదురయ్యే ప్రమాదముందన్నారు. కేవలం ఉద్యోగాలను సృష్టించే రాష్ట్రంగానే కాకుండా, పరిశ్రమలకు భవిష్యత్తు భాగస్వామిగా మార్చేలా తెలంగాణను తీర్చి దిద్దుతున్నామన్నారు. అత్యుత్తమ మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను నిలపడంలో ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, ఐకాం, లైఫ్ సైన్సెస్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటర్నేషన్ స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ, జాతీయ టెక్ కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ హెడ్స్, సోషల్ టాలెంట్ ఫౌండర్ జానీ క్యాంప్ బెల్, క్యారలాన్ గ్లోబల్ సొల్యూషన్స్ ఎండీ పవన్ సచ్‌దేవా, క్రౌడ్ స్ట్రైక్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ మీనన్, ప్రముఖ నటి, రచయిత్రి మందిరాబేడీ, ఫీస్టా 2026 ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు హరికృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**వాస్తవం :శంకరపట్నం:** మానకొండూరు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పాల్గొని వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే సత్యనారాయణ మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఎమ్మెల్యే కోరుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం పార్టీ నాయకులు గొట్టె మధు, ఇషామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి
- అలియాబాద్ మున్సిపాలిటీ లాల్‌గడి మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**మేడిపల్లి : వాస్తవం :** మేడ్చల్ నియోజక వర్గం, అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా అధ్యక్షులు, మేడ్చల్ నియోజ కవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, అదే పార్టీ విజయానికి బా టలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సిం గిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, అంజి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మున్సిపాలిటీ అధ్యక్షులు తుంకి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనదేవత..జనదేవత

**సమ్మక్క తల్లి రాకతో పెరిగిన భక్తుల దర్శనాలు**

**జనసంద్రంగా మారిన మేడారం పరిసరాలు**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

**క్యూలైన్లలో విపరీతమైన రద్దీ**

**భక్తులకు మరుగుదొడ్లు, నీటి వసతి కరువు**

**గద్దెల వద్ద భక్తులు పోటెత్తడంతో చేతులెత్తేసిన పోలీసులు**

**వన దేవతలను దర్శించుకున్న ప్రముఖులు**

**ఇప్పటివరకు కోటిన్నర దాటిన భక్తులు**

**సాఫీగా దర్శనాలు**

**వాస్తవం, మేడారం, జనవరి 30:**

వెదురు కర్రలే దైవాలుగా...గద్దెలే గర్భగుడులుగా...పసుపు- కుంకుమలే వజ్రాభరణాలుగా...బెల్లమే నిలువెత్తు బంగారంగా... ఒడి బియ్యమే పరమాన్నంగా..చీర ముక్క రైక బట్టలే సారెలుగా... సాగుతున్న మేడారం జాతర జనంతో పూర్తిగా నిండిపోయి భక్తులు తన్మయత్వంతో దర్శనాలు చేసుకుంటున్నారు. గురువారం రాత్రి సమ్మక్క తల్లి గద్దె పైకి రావడంతో వనదేవతలు గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శనాలకు క్యూలైన్లలో ఉండటం కనిపించింది.తల్లులకు మొక్కులు సమర్పించేందుకు తన్మయత్వంతో తరలివచ్చే భక్తులు వన దేవత... మన దేవత... జన దేవత అంటూ అపార నమ్మకాన్ని నింపుకుని దర్శనాలు చేసుకుంటున్నారు.

**సమ్మక్క తల్లి రాకతో పెరిగిన దర్శనాలు...**

సమ్మక్క తల్లి గద్దె పైకి చేరడంతో మేడారానికి భక్తులు ఒక్కసారిగా లక్షలాదిగా తరలివచ్చారు.భక్తులతో కిక్కిరిసిన జాతర ప్రాంగణం ఎటు చూసినా భక్తులే...క్యూ లైన్లలో భక్తుల బారులు తీరి మొక్కులు తీర్చుకుంటున్నారు.

**జనసంద్రంగా మేడారం ..**

వనదేవతలందరూ గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు ఒక్కసారిగా దర్శనాలకు మేడారానికి పోటెత్తారు. మేడారం పరిసర ప్రాంతాలు లక్షల మంది భక్తులతో జనసంద్రంగా మారిపోయింది. ఎటు చూసినా భక్తులు బారులు తీరి దర్శనాలకు వెళ్లడం కనిపించింది.

**కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం...**

తల్లులను దర్శనం చేసుకునేందుకు మొదటగా జంపన్నవాగులో పుణ్య స్నాన ఆచరించి భక్తిశ్రద్ధలతో మేడారం ఆలయ ప్రాంగణం చేరుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లలు వృద్ధులు యువకులు యువకులు యువతులు తదితర భక్తులందరూ ఒక్కసారిగా దర్శనాలకు ఎ గబడడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయి క్యూ లైన్లు కూడా సరిపోకుండా రోడ్లపై వరకు భక్తులు దర్శనమిచ్చారు.

**క్యూలైన్లలో విపరీతమైన రద్దీ...**

భక్తజనం ఒక్కసారిగా వనదేవతలను దర్శించుకునేందుకు క్యూలైన్లలో చేరగా అవి పూర్తిగా నిండిపోయి భక్తులకు అసౌకర్యంగా మారాయి. వృద్ధులు, పిల్లలు గాలి సరిగా లేకపోవడం వలన ఉక్కపోతతో నీటి వసతి కూడా సరిగా లేనందువలన సొమ్మసిల్లి పడిపోయారు. అంతేకాకుండా వారికి చికిత్స అందించేందుకు కూడా సరైన సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర అసహనానికి, అసౌకర్యానికి గురైనారు.

**మరుగుదొడ్లు, నీటి వసతి కరువు...**

ఈసారి మేడారం జాతరలో గత జాతరల కన్నా భక్తులకు మెరుగైన



సౌకర్యాలు కల్పించామని చెబుతున్న ప్రభుత్వం, అధికారులు భక్తులకు కనీస సౌకర్యాలు అయిన నీటి వసతి, మరుగుదొడ్లను సరైన సమయంలో సమకూర్చలేకపోయారు. త్రాగేటందుకు వంట చేసుకునేందుకు విపరీతమైన నీటి సమస్యను భక్తులు జాతరలో ఎదుర్కొనట్లుగా భక్తులు భక్తులు తెలియజేస్తున్నారు. మరుగుదొడ్లు పేరుకే ఉన్నాయని, వాటిలో కూడా నీటి సౌకర్యం లేకుండా, శుభ్రం చేయకుండా వదిలే శారని భక్తులు వాపోతున్నారు. పిల్లలు, వృద్ధులు, స్త్రీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లుగా తెలిపారు.

**చేతులెత్తేసిన పోలీసులు...**

వనదేవతలందరూ గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు ఒక్కసారిగా లక్షలలో పోటెత్తడంతో పోలీసు యంత్రాంగం వారిని అదుపు చేయలేక చేతులెత్తేశారు. జంపన్న వాగు వద్ద నుండి ఆలయ పరిసరాలలో, గద్దెల ప్రాంగణాలలో విపరీతంగా భక్తులు పోటెత్తడంతో వారిని నియంత్రించలేక పోలీసు అధికారులు సైతం ఏమీ చేయలేని స్థితిలో కనిపించారు. విఐపి, వివిఐపి క్యూ లైన్లలో సైతం సామాన్య భక్తులను పంపించినా కూడా విపరీతమైన రద్దీ కారణంగా పోలీసు వారు సరియైన డ్యూటీ చేయలేకపోయారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల తర్వాత దర్శనాలు చేసుకున్న భక్తులు తిరుగు పయనమవ్వగా కొంత వెసులుబాటు కలిగి తల్లుల దర్శనాలు ప్రశాంతంగా చేసుకోవడం కనిపించింది. దీంతో భక్తుల రద్దీని అధికారులు, పోలీసులు సమర్థంగా నియంత్రిస్తున్నారు.

**వన దేవతలను దర్శించుకున్న ప్రముఖులు...**

శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ఎంపీ బలరాం నాయక్,పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేష్,భూపాల్‌పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారల దర్శనం చేసుకున్నారు.



పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మ వార్లకు మొక్కులు చెల్లించారు.బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఫుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.



**నేడు జనంలోంచి వనంలోకి**

గత నెల రోజుల నుండి మహా వైభవంగా జరుగుతున్న తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర శని వారం సాయంత్రంతో పూర్తవుతుంది. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సమ్మక్క సారక్కలు జనాల్ని వీడి గద్దెలపై నుండి తిరిగి వనప్రవేశం చేయనున్నారు.





# గనుల్లో మెరుగైన రక్షణ చర్యలు చేపట్టాలి

వాస్తవం : రామగిరి

ఆర్జీ త్రీ,ఓసీపీ 1 ప్రమాదంలో గాయపడిన అభిలాష్ అప్రెంటిస్‌షిప్ ఫిట్టర్ ను పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జి3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య,పని స్థలాల్లో మెరుగైన రక్షణ చర్యలకై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి వెళ్లి బాధితుడికి అందుతున్న వైద్య సౌకర్యాలు తెలుసుకొని బాధితుడు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు,దానికి వైద్యులు సానుకూలంగా స్పందించి ప్రస్తుతం తన కాలుపై వాపు ఎక్కువగా ఉండటం వలన శస్త్ర చికిత్సకు ఆలస్యం అవుతున్నది వాపు తగ్గడం కోసం ప్రత్యేక వైద్యం అందిస్తున్నాము అని చెపుతూ రెండు మూడు రోజుల్లో శస్త్రచికిత్స చేస్తామని తెలిపారు. బాధి



తుడికి చికిత్స విధానంలో భయపడకుండా ఉండమని ధైర్యం చెప్పి మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.పరామర్శించిన వారిలో ఓసీపీ1 ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్,బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్,అసిస్టెంట్ సెక్రటరీ కొండ్ల మల్లేష్‌లు ఉన్నారు.

## చందుర్తిలో ఘనంగా గాంధీ వర్ధంతి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం దేశ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ గొప్ప సిద్ధాంతాలు గల వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.కొందరు స్వార్థ రాజకీయాలతో ఆయన పేరును పౌర సమాజానికి దూరం చేయాలని చూస్తున్నారని, ఈ పద్ధతి మంచిది కాదన్నారు.దేశానికి స్వతంత్రం వచ్చిందంటే ఆయన కృషి ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిశ్యం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బాసెటి భాస్కర్,రాచకొండ సత్యనారాయణ ఇరుకుల్ల సురేష్, సామ రాజేశం,కొత్త గణేష్,మేడిశెట్టి జగన్, కిషన్, చంద్రమౌళి,గణేష్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి

**సబితా ఇంద్రారెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బిఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉత్తర్వుల మేరకు అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా వనం శ్రీరామ్ రెడ్డి ఎంపికయ్యారు.ఈ మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పి. కార్తీక్ రెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. ..కాంగ్రెస్ విధి విధానాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు.రాబోవు జిహెచ్ఎంసి ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటాలని నాయకులకు సూచించారు. డివిజన్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరి



స్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు.వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ నమ్మకంతో ఇచ్చిన బాధ్యతతో జిహెచ్ఎంసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. డివిజన్ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి, సబితా ఇంద్రారెడ్డికి, కార్తీక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, చిత్తారి, ముఖేష్, లక్ష్మణ్, భంగి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, మల్లేష్, జైహింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపల్ ఎన్నికల్లో

# 8వ వార్డు నుండి నామినేషన్ వేసిన శివకుమార్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కౌన్సిలర్‌గా గుగులోత్ శివకుమార్ నామినేషన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి ప్రారంభమైన ఈ కార్యక్రమం, పార్టీ జెండాలతో నిర్వహించిన భారీ ర్యాలీతో 8వ వార్డంతా గులాబీ వర్ణంలో మెరిసింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, వార్డు ఇన్‌చార్జిలు, గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివకుమార్‌కు తమ మద్దతు ప్రకటించారు. ప్రజలతో మమేకమై, నమస్కారాలతో పలకరించిన ఆయన తీరు జనాల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచింది.నామినేషన్ అనంతరం వార్డు ప్రజలను ఉద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ... తాను అభ్యర్థిగా మాత్రమే కాకుండా ప్రజల మధ్య నుంచే ఎదిగిన వ్యక్తిగా వారి ముందుకు వచ్చానని తెలిపారు. వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటి సమస్య తనకు సుపరిచితమని, ప్రజల కష్టాలు, ఆశయాలే తన రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఆయన, ప్రజలకు రావాల్సిన పరిహారాలు, మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలను 8వ వార్డులో అమలు చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కారు గుర్తుకు




ఓటు వేసి తనను కౌన్సిలర్‌గా గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదాన్ని ఎప్పటికీ వృథా కానివ్వనని, ప్రజల గెలుపే తన గెలుపని స్పష్టం చేశారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



## క్రీడా పోటీలలో సత్తా చాటిన

# జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు

వాస్తవం : రాజేంద్రనగర్

సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం పాఠశాల ఇన్చార్జి, ప్రధానోపాధ్యాయురాలు సరళ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అవకాశం వచ్చినప్పుడల్లా క్రీడా పోటీలలో పాల్గొని వారి లో దాగి ఉన్న ప్రతిభను చాటాలని ఆమె అన్నారు.వ్యక్తిత్వ వికాసానికి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.ఈ పాఠశాల నుండి కబడ్డీ పోటీలో పాల్గొన్న బాలురు ప్రథమ బహుమతి గెలుపొందగా, బాలికలు ద్వితీయ బహుమతిని సాధించారు. కోకో పోటీలలో బాలికలు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతిని బాలురు గెలుపొందారు.



అంతేకాకుండా వాలీబాల్‌లో బాలికలు రెండవ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి, జోనల్ సెక్రెటరీ కేతావత్ గంగ్యా నాయక్, పిడి జ్యోతి, కే. సుదర్శన్, సురేష్, జనార్దన్ చారి, జంగయ్య, రత్నప్రభ, సంధ్యా, ఉదయలక్ష్మి, నరసింహ చారి, కవిత, ప్రమిద, పుష్పలత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లైసెన్సు కలిగిన ఫెర్టిలైజర్స్ షాపులోనే ఎరువులను కొనుగోలు చేయాలి

వాస్తవం : అడ్డగూడూరు

లైసెన్సు కలిగిన ఫెర్టిలైజర్స్ షాపులోనే ఎరువులు, విత్తనాలు కొనాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కిసాన్ అగ్రిమాల్, మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఎంటర్ప్రైజెస్,ఆర్సిఎస్ ఫార్మ్ హబ్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,చౌళ్ళ రామారంలోని అగ్రి రైతు సేవాకేంద్రం ఫెర్టిలైజర్ షాపులను సందర్శించి,తనిఖీ చేసి షాప్ లలోని విత్తనాలు, మందులను రికార్డులు లైసెన్సు లకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్సు కలిగిన మందుల షాపులలోనే విత్తనాలను,మందులను కొని నష్టాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.యజమానులు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకొని లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. షాపులో యజమానులు ప్రతి వస్తువును ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు.ఎరువుల బస్తాలను ఈపీఓఎస్



మిషన్ ల ద్వారా ఆధార్ కార్డు నెంబర్లు ఎంటర్ చేసి దానికి అనుగుణంగా ఎరువులను అమ్మాలన్నారు. షాపులలో ఉన్న ఎరువుల బస్తాలను ఈపీఓఎస్ మిషన్లో అమ్మిన ఎరువుల బస్తాలను సరి చూసి పరిశీలించామన్నారు.ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులో ప్రదర్శించాలని, ఆన్లైన్లో బిల్లింగ్ చేయాలని, యూరియా కొరత ఏమి లేదని రైతులు ఒకేసారి మొత్తంలో ఎరువులు కొనుగోలు చేయకూడదని ఏ దపాకి కావలసిన ఎరువులను అప్పుడే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగ చారి, ఆయా షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం విలేజ్ నది ఒడ్డున వేసినటువంటి సమ్మక్క సారలమ్మ దేవతలను అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి కుటుంబ సభ్యులు దర్శించుకోవడం. ఈ సందర్భంగా ఎస్సై బోయ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే ఎటువంటి మేడారం తర్వాత రెండవ జాతర అయినటువంటి సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా పూజారులచే,భక్తుల చేత భక్త జనంతో భక్తిశ్రద్ధలతో సమ్మక్క సారలమ్మను చుట్టుపక్కల ఉన్నటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి మంచిర్యాల జిల్లా భక్తులు దర్శించుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే కోరిన కోరికలను నెరవేర్చే తల్లి అనే నమ్మకంతో ఈ దేవతలను దర్శనం చేసుకోవడం జరిగిందని అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి,ఈ ఒ రాజకుమార్, అంతర్గం తహసిల్దార్ తూమూ రవీందర్ పటేల్, మండల ప్రజా పరిషత్ అధికారి గాంభిరావుపేట తిరుపతి, డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, మండల పర్యవేక్షణ అధికారులు మామిడాల కర్ణాకర్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి ప్రవీణ్ కుమార్, అంతర్గాం పోలీస్ అధికారి బోయ వెంకటస్వామి,గిర్దవార్లు శ్రీమన్,రమేష్, ఆలయ





కమిటీ సభ్యులు కోల రామ్మూర్తి గౌడ్,ఆవుల గోపాల్ యాదవ్,ధరణి నరేందర్ పటేల్,పల్లికొండ తిరుపతి, సోకాల మనమ్మ,జి పి ఓ లు మర్రి శంకర్ స్వామి, శ్రీనివాస్,వినోద,పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజాపరిషత్ అధికారి సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 15 వార్డ్ కాంగ్రెస్

# అభ్యర్థి చిట్టిబాబు నామినేషన్




వాస్తవం : ఆందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు తన నామినేషన్ ను అట్టహా సంగవేశారు. పట్టణంలోని15 వార్డ్ నుండి తన కార్యకర్తలతో బ్యాండ్ మేళాలు డప్పు చప్పుళ్ళు డి జె సౌండ్ లతో కార్యకర్తలు నినాదాలు, చేసుకుంటూ బాణా సంచాలను పేల్చు కుంటూ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వార్డులో ప్రజలు చేంజ్ కోరుతున్నారని అక్కడ ఎన్నో సమస్యలు కుంటుపడి ఉన్నాయని గెలిచిన వెంటనే వాటిని సత్వర పరిష్కారం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన

# హాబిభా సుల్తాన



వాస్తవం : జూబ్లిహిల్స్

మహాత్మా గాంధీ వర్ధంతి ప్రతి సంవత్సరం జనవరి 30న జరుపుకుంటారు. ఎందుకంటే 1948 జనవరి 30 న ఢిల్లీలో నాదురామ్ గాడ్సే అనే హిందూ మతోన్మాది గాంధీజీని కాల్చి చంపాడు. ఈరోజును భారత దేశంలో షహీద్ దినస్( అమరవీరుల దినోత్సవం ) గా పాటిస్తారు. దేశం మొత్తం ఆయనకు నివాళులు అర్పిస్తారు . జాతిపిత మాత్మ గాంధీ ఆశయాలను గుర్తు చేసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. అటువంటి కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ వినాయకరావు నగర్ (బొరబండ బస్ స్టాప్) వద్ద జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పులమాలవేసి ఘన నివాళ్లు అర్పించారు. బొరబండ కార్పొరేటర్,మాజీ డిప్యూటీ మేయర్( జి హెచ్ ఎం సి ) మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్ సతిమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, అక్కా అని పిలిస్తే నేనున్నా పలికే హబీబా సుల్తాన. వినాయక నగర్ బస్తీ అధ్యక్షుడు ఎస్. ఆనంద్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాసుల మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, పలు బస్తి అధ్యక్షులు అనంద్,బాలరాజ్ గౌడ్,శివ కుమార్ గుప్త,హిదయత్,ఖదిర్,రవి నాయుడు, యాదన్న, గంగ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ధర్మా రెడ్డి,బాలు,అనిల్, వెంకట లక్ష్మి,జరీనా,శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హబిబా సుల్తానా మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని అన్నారు.

### జనంతో మమేకమై ప్రజాసేవకై

# ముందుకు వస్తున్న బూరుగు వంశీకృష్ణ

**గెలుపే లక్ష్యంగా భారీ ర్యాలీ చేపట్టిన బి.ఆర్.ఎస్**

**బిఆర్ఎస్ పార్టీ 57వ డివిజన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**

**వాస్తవం:గోదావరిఖని టౌన్**



రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ సత్తా చాటేందుకు యువ నాయకులను రంగంలోకి దింపింది. 57వ డివిజన్ బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బూరుగు వంశీకృష్ణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు వం దల మందితో నామినేషన్ కు భారీ ర్యాలీ చేపటా్టరు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, డివిజన్ అభివృద్ధి,కార్పొరేషన్ పై బిఆర్ఎస్ మేయర్ గె లుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కెసిఆర్,కే.టీ రామన్న,కొప్పుల ఈశ్వర్ అన్న,రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి,కోరుకంటి చందర్ నాయకత్వంలో రామగుం డం కార్పొరేషన్‌లో మేయర్‌గా బిఆర్ఎస్ జెండా ఎగర వేసేందుకు మెజారిటీ బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపుకు ప్రజలు దీవించాలని కోరారు. అధికారం లేని సమయం లోనే డివిజన్ సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చానని,రామగుండం కార్పొరేషన్‌లో టిఆర్ఎస్ జెండా ఎగిరితేనే ఈ ప్రాంత ప్రజలకు శ్రీరామరక్ష అని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి జహీద్ పాష,మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నిం బాను,పరస స్వాతి,షరీఫ్, నడిపల్లి సాయి,అక్బర్,మడిపెల్లి తిరుపతి,గణపురం శ్రీధర్,జాలి రవి,కుమార్,బుర్ర కుమా రస్వామి,శ్రీరాము లా కొమురయ్య,కనకయ్య,ఓదెలు,న మైండ్ల సాయి,నామ శివ,ఛత్రియ,కమల్, జ్యోతి,రాధ, పద్మ, అసిఫా తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ స్థాయి క్రీడాకారులను

# ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు

**సిఎం కప్ క్రీడలు ప్రారంభం**

**వాస్తవం : అడ్డగూడూరు**





గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఓ శంకరయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ రెండవ ఎడిషన్ మండల స్థాయి క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఎంపిడిఓ శంకరయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. క్రీడాకారులు ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియనుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయనీ గ్రామీణ క్రీడాకారులు,విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి,ఎంపీఓ ప్రేమలత, పర్యవేక్షకులు దేవేందర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు పూజారి వనజ సైదులు, విష్ణువర్ధన్,లింగస్వామి, నాగయ్య, సులోచన, వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, ఏ.పి.ఓ రవీందర్,పీడీలు నరేష్,అశ్విని,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరాలి

**వాస్తవం : మోత్కూర్**



ఈరోజు భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల కు పోటీ చేసే అభ్యర్థులతో పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి నామినేషన్లు వేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపిసూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య బిజెపి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ సమత విచ్చేసి నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అన్ని వార్డులలో అధిక మెజార్టీతో గెలుపొందాలని మోత్కూర్ మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరాలని ఈ సందర్భంగా అన్నారు పట్టణ అధ్యక్షులు చాడ మంజులా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ కూరాకుల వెంకన్న వివిధ వార్డుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పోచం సోమయ్య,పత్తి శివ ఉమాపార్వతి,గుమ్మడవెల్లి పరశురాములు, మోత్కూర్ బ్రహ్మాచారి,ఎడ్ల రమాదేవి రాము,మరాటి విజయలక్ష్మి,బెల్లంకొండ ఆంజనేయులు,దొంతర బోయిన ధనలక్ష్మి సత్యనారాయణ,మధు సోమేశ్వరి,ఏశబోయిన రమణ అన్నపు సత్యనారాయణ ,బీసు మధు,గొడుగు చంద్రమౌళి,బద్దం మహేందర్ రెడ్డి,మరియు పార్టీ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ,నాయకులు ఆరే శ్రీనివాస్,నరేందర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు సందర్భంగా

# పేద మహిళలకు చీరల పంపిణీ

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**వాస్తవం : వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకటరాజం –భారతి దంపతుల కుమారుడు సనత్ చంద్ర దినోత్సవం సందర్భంగా అందించిన సహకారంతో పేద మహిళలకు శుక్రవారం అన్నదానంతోపాటు చీరల పంపిణీ చేసినట్లు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, పొలాస రాజేందర్, నడిగొట్టు కృష్ణ వస్తాద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## 50 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్రస్థాయిలో పంట పోలాల పరిశీలన**



**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగాపూర్,గట్టి సింగారం గ్రామాలలో రవీందర్ రెడ్డి అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట పొలాలను ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రంగాపూర్,గట్టి సింగారం గ్రామాలలో రైతులందరూ కలిసి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ఇక్కడ గుట్ట పై విద్యుత్ సరఫరా నిమిత్తం 9 లక్షల రూపాయలు కలెక్టరేట్ నుంచి కేటాయించి పనులు పూర్తి చేసామని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 50 ఎకరాలలో ఆయిల్ మొక్కల నాటే పనులు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# బీమాతో కుటుంబానికి ధీమా

**పాలసీదారులకు రక్షణ ఎల్ఐసి**

**ప్రతి ఒక్కరూ పాలసీ కలిగి ఉండాలి**

**మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ భాను**

వాస్తవం : మరిపెడ



జీవిత బీమాతో కుటుంబం ధీమాగా ఉంటుందని, ప్రతి ఒక్కరు ఎల్ఐసి ఇన్సూరెన్స్ తీసుకుంటే విధి వక్రీకరించిన వారి కుటుంబం వీధిన పడకుండా ధీమాగా ఉంటుందని మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ భాను అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుర్రప్ప తండాకు చెందిన బానోతు నవిలి ఇటీవల మరణించగా ఆమె పేరు మీద మంజూరైన రూ. 13 లక్షలు నవిలి కుటుంబ సభ్యుల ఖాతాలోకి వచ్చిన సందర్భంగా గుర్రప్ప తండాలో నిర్వహించిన సమావేశానికి బ్రాంచ్ మేనేజర్ భాను, డిఎం ఉపేందర్ నరసింహారావు లు ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ పాలసీదారులకు రక్షణ ఎల్ఐసి సంస్థ పనిచేస్తుందన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని రోజులని, ఉన్నట్టుండి కుటుంబ యజమాని మృత్యువాత పడితే అతనిపై ఆధారపడిన భార్య,పిల్లల,కుటుంబ సభ్యుల జీవనం దుర్భరమవుతుందని, అదే ఎల్ఐసి పాలసీలో చేరితే కుటుంబానికి నిండైన భరోసా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి స్తోమతకు తగ్గట్టుగా పాలసీ తీ సుకుంటే కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు వారి భవితకు,ఆర్థిక భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి.అదేవిధంగా అనుకోని విధంగా కుటుంబ యజమాని మరణించినా బాధిత కుటుంబం వీధిన పడకుండా,సజావుగా జీవనం సాగించడంతో పాటు వారి పిల్లలను సైతం చదివించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. పాలసీ క్లెయిమ్ ద్వారా వచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాలసీ ఇవ్వడంతో పాటు అట్టి పాలసీలను లాప్స్ కాకుండా వారితో మళ్ళీ కట్టించడం గొప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ గుగులోతు వీరన్న, సర్పంచ్ బానోత్ శరత్,మాజీ సర్పంచ్ బానోత్ రమేష్,హలావత్ శంకర్,సేవ్యా,వెంకన్న,ఇంద్ర,కవిత, సేల, తండా పెద్దలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన

# సాధారణ,వ్యయ పరిశీలకులు



వాస్తవం : సిరిసిల్ల

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసినఎస్ ఎస్ టిచెక్ పోస్ట్ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు,వ్యయ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,రాజ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్ పోస్ట్లో ఉన్న సిబ్బంది వద్ద ఉన్న వివిధ రిజిస్టర్లు పరిశీలించారు.వారికి పలు సూచనలు చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.20 లక్షల డబ్బులు సీజ్ చేశామని,తదుపరి విచారణ కోసం పోలీసులకు అప్పగించామని అధికారులు తెలిపారు.ఈ తనిఖీలో నోడల్ అధికారులు నవీన్ కుమార్,భారతి,తదితరులు ఉన్నారు.

# ఆజాద్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరణ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ గజ్వేల్లోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... యువత సైనిక సేవల పట్ల ఆసక్తి పెంచుకుని దేశ రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్మీలో చేరడం ద్వారా తమ గ్రామానికి, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావచ్చని అన్నారు. ప్రస్తుతం యువత అధికంగా సోషల్ మీడియా,మొబైల్ ఫోన్లకు ఆకర్షితులవుతున్నారని,అలా కాకుండా డిఫెన్స్ అకాడమీ వంటి శిక్షణా సంస్థల్లో చేరి క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అకాడమీ నిర్వాహకులు పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ నీల చంద్రం, సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కోశాధికారి డి.జోజి,అసోసియేషన్ సభ్యులు అశోక్,సురేందర్ రెడ్డి, మల్లికార్జున, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ నామినేషన్



వాస్తవం : గోదావరిఖని టౌన్

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,వారి సతీమణి మనాలి ఠాకూర్,11వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా,సతీమణి మనాలి ఠాకూర్ నామినేషన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ... ప్రజల అభివృద్ధే లక్ష్యంగా,డివిజన్ సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రకాష్ తేజస్విని కృషి చేస్తారని అన్నారు,వీరిని చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పెద్ద మనుషులు మహిళా సోదరిమణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించారు.చందుర్తి ఎంపీడీవో ఎల్ రాధ, సీఐ జి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యంగౌడ్, మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ లు సంయుక్తంగా క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ....విద్యార్థులకు ఆటలు మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యం పెరుగుతుందని, క్రీడల ద్వారా మంచి దారిలో నడిచేందుకు సాధనంగా పనిచేస్తాయని అన్నారు. ఆటలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుని గెలుపు ఓటములు సమానంగా చూస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి,జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, ఎస్ ఐ జిల్లెల్ల రమేష్, ఉపాధ్యాయులు పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్మీ పై శిక్షణ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆర్మీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్మీ ఆఫీసర్స్ విద్యార్థులందరికి ఆర్మీ గూర్చి అవగాహన కల్పించారు.ఆర్మీ ఎంపిక పరీక్షకి ఏ విధంగా ప్రిపేర్ కావాలో,ఎంత వయసు ఉండాలో,ఎగ్జామినేషన్ కి సంబంధించిన ప్రణాళిక గూర్చి పూర్తిగా వివరించారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది కాబట్టి అందరు దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని,అందుకు దేశ రక్షణలో భాగంగా ముందుకు రావాలని,ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మి అధ్యాపక బృందం, ఆర్మీ ఆఫీసర్స్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాజ్యాధికార పార్టీ**

**2వార్డు అభ్యర్థిగా**

**ఈదునూరి సరిత- జైపాల్ పోటీ**



వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ; రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల దాఖలుకు శుక్రవారం చివరి రోజు కావడంతో,పెద్దపల్లి మున్సిపాలిటీలో అభ్యర్థుల తాకిడి భారీగా పెరిగింది.తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఈదునూరి సరిత జైపాల్ నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం తన పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా సరిత-జైపాల్ మాట్లాడుతూ మున్సిపల్ నామినేషన్ల ఘట్టం చివరి రోజున ప్రజల ఆశీస్సులతో బరిలో నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు.

# ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పేద విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని,ముందుగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పాఠశాల మరియు వాహన ఫీజులో రాయితీ కల్పిస్తామని చెప్తుతూ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు చేస్తున్నారని అన్నారు అలాంటి పాఠశాలలను గుర్తించి వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ప్రయివేట్ పాఠశాలు కనీస మౌలిక వసతులు కల్పించకుండా ధనార్జనమే ధ్యేయంగా పని చేస్తున్నాయని కోరారు.పిజులు కోసం విద్యార్థులను చితక బాధిన సంఘటనలు జరుగుతున్న విద్య అధికారుల నిర్లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు.ఇప్పటికైన జిల్లా విద్య అధికారులు పాఠశాలను తానికి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న వాటిని గుర్తంపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రకటించారు.



# బొప్పాపూర్ గ్రామంలో ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్న వారిలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి ఉన్నారు. అలాగే వార్డు సభ్యులు కొత్త ప్రసాద్,చంద్రం, బొమ్మవేని కృష్ణ, బొమ్మనేని వెంకటేష్,దూస శీను,హసన్ నవ సంజీవ్ రెడ్డి,బంటి,సింగారం మధు తదితరులు పాల్గొన్నారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో జాతర సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.



**సీఎం కప్ కబడ్డీ**

# వాలీబాల్ పోటీలు ప్రారంభం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలోని క్రీడా మైదానంలో సీఎం కప్ కబడ్డీ,వాలీబాల్ పోటీలను స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులుఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాగర బేగం గౌస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్,వర్ద ప్రవీణ్,నాయకులు చిన్ని బాబు,గిరిధర్ రెడ్డి,షకీల్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ క్రీడలు యువతకు ఆరోగ్యం, క్రమశిక్షణ,ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. సీఎం కప్ పోటీల ద్వారా గ్రామీణ స్థాయిలో ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.

# కేశవపట్నంలో సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండలం కేశవపట్నంలో నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ జాతరకు శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. జాతర సందర్భంగా కేశవపట్నం ప్రాంతం భక్తజనంతో కిటకిటలాడింది. శంకరపట్నం,తిమ్మాపూర్,చిగురుమామిడి,గన్నేరువరం,బెజ్జంకి,మానకొండూర్ మండలాలతో పాటు కరీంనగర్, కామారెడ్డి జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు ఎత్తు బంగారం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. జాతర ప్రాంగణంలో భక్తులు అక్కడే కోళ్లు కొనుగోలు చేసి వంటలు చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనాలు చేశారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో పూజాసామగ్రి, మిఠాయిలు తదితర వస్తువులు కొనుగోలు చేశారు. కొంతమంది భక్తులు వనదేవతలకు తలనీలాలు సమర్పించారు. జాతరను ప్రశాంతంగా నిర్వహించేందుకు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు సమ్మక్క--సారలమ్మలను దర్శించుకున్నారు.



**వినూత్న రీతిలో**

# 12వ వార్డ్ అభ్యర్థి నామినేషన్

**ఆశీర్వదిస్తే 12వ వార్డులో సేవ చేస్తా**




**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వవార్డు కాంగ్రెస్ అభ్యర్థి వినూత్న రీతిలో నామినేషన్ దాఖలు చేశారు. అవార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోరబోయిన సరస్వతి (నాని) ఎడ్ల బండి పై భారీ ర్యాలీగా తన కార్యకర్తలతో వార్డు ప్రజలతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12వ వార్డులో ఇంకా ఎన్నో పనులు పెండింగ్ ఉన్నాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో వాటన్నింటినీ పూర్తి చేస్తామని తెలిపారు. ఇంకా మంత్రి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి పాటుపడతామని ఈసారి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని సరస్వతి( నాని) వాడు ప్రజలను కోరారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణ సన్నాహక సమావేశానికి తరలిరండి

**జాతీయ మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి కొంగూరు సత్యనారాయణ వెల్లడి**


**చర్ల : వాస్తవం**


మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చే యనున్న భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ సన్నాహక సమావేశానికి మాల మహానాడు నా యకులు,కార్యకర్తలు,ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి కొంగూరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ సూచనలతో మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో మండల పరిధిలోని ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన తేగడ గ్రామం వై జంక్షన్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకొని ఫిబ్రవరి 1 ఆదివారం నాడు మధ్యాహ్నం 3:30 గంటలకు మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో మండల మాల మహానాడు నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావే శం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ నాయకులు,డివిజన్ నాయకులు, మండల సీనియర్ నాయకులు విచ్చేస్తున్నారని,సమావేశంలో త్వరలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ ని ర్మాణానికి సంబంధించిన విధి విధానాలు,భవిష్యత్తు కా ర్యాచరణ,అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఏర్పాటు,ఆహ్వాన కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి తుది నిర్ణయాన్నిక మిటీల ప్రకటనను ఆదివారం ప్రకటించనున్నట్లు వెల్లడించారు.



## సరైన జీవన శైలితోనే

# షుగర్ నియంత్రణ






**డయాబెటిస్ ఒక్కసారి వచ్చిందంటే వదిలించుకోవడం చాలా కష్టం. డయాబెటిస్ ఉన్నప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తంలోని షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. షుగర్ లెవల్స్ అదుపు తప్పకుండా డయాబెటిస్ ఎలా నియంత్రించాలో ఇప్పుడు చుద్దాం.**

**రోజు రోజుకి డయాబెటిస్ సమస్య వేగంగా పెరుగుతోంది. భారతదేశంలో 10 కోట్లకు పైగా డయాబెటిస్ రోగులు ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. అంతేకాకుండా 15 కోట్లకు పైగా ప్రీ డయాబెటిస్ స్టేజ్‌లో ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. మన శరీరంలో ఇన్సులిన్ నిరోధకత ఉన్నప్పుడు, రక్తంలో చక్కెర స్థాయి అదుపులో లేనప్పుడు ఈ వ్యాధి వస్తుంది. డయాబెటిస్‌ను సకాలంలో నియంత్రించక పోతే, అది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. మధుమేహానికి సరైన చికిత్స లేదు. అయితే, ఇంట్లోనే సరైన జీవనశైలి ద్వారా షుగర్‌ని నియంత్రించవచ్చు. షుగర్‌ని ఐదు సులభమైన మార్గాల ద్వారా కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆ మార్గాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.**

### ఆహారం

హెల్త్ లైన్ నివేదిక ప్రకారం, మధుమేహాన్ని నియంత్రించడానికి సరైన ఆహారం చాలా ముఖ్యం. తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. మీ ఆహారంలో కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, పప్పుధాన్యాలు, గింజలను చేర్చుకోండి. అధిక స్వీట్లు, జంక్ ఫుడ్‌ను నివారించండి. ఎందుకంటే అవి చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా ఆ హారంలో నూనె, ఉప్పు మొత్తాన్ని తగ్గించండి. అంతే కాకుండా చిన్న భాగాలలో ఆహారాన్ని తినండి. దీంతో రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది.

### వ్యాయామం

చక్కెర స్థాయిలను నియంత్రించడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. డయాబెటిక్ రోగులు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు తేలికపాటి లేదా మితమైన వ్యాయామం చేయాలి. చురుకైన నడక, యోగా, సైక్లింగ్ లేదా స్విమ్మింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల చక్కెరను నియంత్రించవచ్చు. వ్యాయామం శరీర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ఇది గ్లూకోజ్ కణాలకు బాగా చేరుకోవడానికి సాయపడుతుంది. చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. వ్యాయామం బరువును కూడా నియంత్రిస్తుంది. ఇది మధుమేహానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### ఒత్తిడిని తగ్గించుకోండి


మధుమేహం పెరగడానికి ఒత్తిడి ఒక ప్రధాన కారకం కావచ్చు. ఈ రోజుల్లో చాలా మంది బిజీ లైఫ్‌స్టైల్ వల్ల ఒత్తిడికి గురవుతున్నారు. మీరు ఒత్తిడిలో ఉన్నప్పుడు శరీరంలో కార్టిసాల్, ఇతర హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి చక్కెర స్థాయిని పెంచుతాయి. ఒత్తిడి తగ్గించుకోవడానికి ధ్యానం, ప్రాణాయామం వంటి వాటిని లైఫ్‌స్టైల్‌లో భాగం చేసుకోండి. ఒత్తిడిని తగ్గించడం వల్ల చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అంతేకాకుండా మొత్తం ఆరోగ్యానికి చాలా మంచిది.

### ప్రతి రోజూ షుగర్ లెవల్స్ చెక్ చేసుకోండి

డయాబెటిస్ నిర్వహణలో క్రమం తప్పకుండా రక్తంలో షుగర్ లెవల్స్ చెక్ చేసుకోవడం చాలా ముఖ్యం. దీంతో చక్కెర స్థాయి ఏంటి, మందులు లేదా ఆహారంలో ఏవైనా మార్పులు అవసరమా అన్న విషయంపై క్లారిటీ వస్తుంది. వైద్యుడిని సంప్రదించిన తర్వాత, ప్రతిరోజూ లేదా వారానికి కొన్ని రోజులు రక్తంలో షుగర్ స్థాయిల్ని కొలవండి. ఆ లెక్కల రికార్డును ఉంచండి. ఈ చిన్న పని మందుల ప్రభావాన్ని మెరుగు పరుస్తుంది. అంతేకాకుండా సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఓ క్లారిటీ వస్తుంది.

### సరైన సమయంలో మందులు ముఖ్యం

డయాబెటిస్ మందులను సరైన సమయంలో, సరైన పరిమాణంలో తీసుకోవడం చాలా ముఖ్యం. మందుల పట్ల నిర్లక్ష్యం చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది. అలాగే, మందులతో పాటు సరైన ఆహారం, వ్యాయామం వంటివి ఫాలో అవ్వడం వల్ల మెడిసిన్ ప్రభావం రెట్టింపు అవుతుంది. వైద్యుణ్ని సంప్రదించకుండా మందుల్ని మార్చడం లేదా ఆపడం చేయవద్దు. మందుల వల్ల ఏదైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటే వెంటనే వైద్యుణ్ని సంప్రదించండి. ఈ పంచ వ్యూహం పాటించడం వల్ల షుగర్‌ని నియంత్రణలో ఉంచుకోవచ్చని నిపుణులు అంటున్నారు.



## అభివృద్ధి పేరుతో

# ప్రకృతి విధ్వంసం



**భూమి**, అడవులు, నదులు, సముద్రాలు, గాలి, నీరు వంటి సహజ వనరులు ప్రజలందరికీ చెందాల్సినవి. కానీ అభివృద్ధి పేరుతో పెట్టుబడిదారీ వర్గం వీటిని నిర్దాక్షిణ్యంగా దోచుకుంటోంది. ఫలితంగా గ్రామాల్లోనూ, విస్తరిస్తున్న నగరాల్లోనూ భవిష్యత్ సామాజిక అవసరాలకు సరిపడా భూమి మిగలడం లేదు. ఉమ్మడి భూములు, ప్రజా స్థలాలు, సహజ వనరులు వ్యవస్థాగతంగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోతూ, సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోంది. పేదలు, మధ్యతరగతి, అణగారిన వర్గాల వ్యక్తిగత ఆస్తులుగా ఉన్న చిన్న రైతు భూములు సరైన ప్రణాళిక లేకుండా ఉత్పాదకత లేని రంగాలుగా మారుతున్నాయి. భూమి ప్రైవేటీకరణ విస్తరిస్తున్న కొద్దీ, వ్యవసాయంపై ఆధారపడిన కోట్లాది ప్రజల జీవనాధారం తీవ్రంగా దెబ్బ తింటోంది.

భూమి పరాయీకరణ ప్రభావం ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడింది. వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జాతీయ ఆదాయంపై దాని ప్రభావం, పేదరికం పెరగడం, అసమానతలు తీవ్రమవడం, ఆహార కొరత పెరగడం ఇవన్నీ స్పష్టంగా కనిపిస్తున్న పరిణామాలు. దశాబ్దాలుగా వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ, ఖనిజాలు, ఇంధనం, భూ సేకరణ, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, వాణిజ్యం వంటి అంశాల్లో ప్రజా ప్రయోజనాలకు అనుగుణమైన విధానాలు అమలు చేయలేదు. ఈ విధానాలే లక్షలాది మందిని జీవన సంక్షోభంలోకి నెట్టుతున్నాయి.

నూతన ఆర్థిక విధానాలు, పారిశ్రామిక విధానాలు, ప్రపంచీకరణ వ్యూహాల ద్వారా జాతీయ స్వయం సమృద్ధి అనే భావననే పాలక వర్గాలు ప్రశ్నించాయి. గాలిలో ఊగే దీపంలా, ప్రజల జీవితాలను ప్రపంచ మార్కెట్ సంక్షోభాలకు బానిసలుగా మార్చారు. వ్యవసాయ రంగాన్ని తప్పనిసరి సంక్షోభంలోకి నెట్టడం ద్వారా భూమి పరాయీకరణ మరింత తీవ్రమవుతోంది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను సామ్రాజ్యవాద శక్తులకు అప్పగించడం వల్ల కోట్లాది మందికి ఉపాధి భద్రత లేకుండా పోతోంది. భారత పాలక వర్గాలు దశాబ్దాలుగా సామ్రాజ్యవాదం, ఏకాధిపత్య పెట్టుబడిదారితనానికి అనుకూలంగా వ్యవహరించడమే ఈ సంక్షోభానికి మూల కారణం.

వ్యవసాయం ఆధారిత ఎగుమతి పరిశ్రమల గురించి ప్రభుత్వం మాట్లాడుతున్నప్పటికీ, వాస్తవంలో అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాల విధానాలకు తలొగ్గి దిగుమతి సుంకాలను తీవ్రంగా తగ్గిస్తోంది. ఫలితంగా విదేశాల నుంచి భారీగా ఆహార పదార్థాలు, నూనెలు, పత్తి, ఇతర ముడి సరుకులు దేశంలోకి వస్తున్నాయి. దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నా, ప్రభుత్వం కళ్లుమూసుకుంటోంది. వ్యవసాయ రంగం క్షీణిస్తున్నా, ఏకాధిపత్య కార్పొరేట్లకు లాభాలు వస్తున్నాయనే కారణంతో ఈ విధానాలు కొనసాగుతున్నాయి.

ఒక వైపు దేశంలో నిరుద్యోగం పెరుగుతుండగా, మరో వైపు ఆహార దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. అయినా జీడీపీ గణాంకాలను వక్రీకరించి ప్రజలను మభ్యపెడుతున్నారు. ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పతనం, విదేశీ రుణాలపై చెల్లిస్తున్న వడ్డీలు, రాయల్టీ చెల్లింపులు విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఖాళీ చేస్తున్నాయి. దీని వల్ల ముడి సరుకులు, ఇంధనం దిగుమతుల్లోనూ బహుళ జాతి సంస్థలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

వ్యవసాయ రంగం కుప్పకూలడం వల్ల ఏర్పడిన ఉత్పాదకత సంక్షోభం రైతుల సంపదను అపారంగా నాశనం చేసింది. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు వ్యవసాయం పట్ల విసుగుపడుతున్నారు. సారవంతమైన, విలువైన భూములున్న ప్రాంతాల్లోనే భూమి పరాయీకరణ ఎక్కువగా జరగడం పెట్టుబడిదారీ వర్గాల అసలు లక్ష్యాన్ని బయటపెడుతోంది.

ప్రభుత్వాల సహకారంతో కార్పొరేట్లు లక్షల ఎకరాల భూమిని ప్రైవేటు ఎస్టేట్లు, కార్పొరేట్ ఫార్ములు, ప్రైవేటు అడవులు, ప్రయివేటు జంతు సంరక్షణ కేంద్రాలు ("జూ" పార్క్‌లు) గా మార్చుకుంటున్నారు. భూ సేకరణ చట్టాల పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఏజెంట్‌లా పనిచేస్తోంది. దీనికి ఎదురు నిలిచిన రైతులను అణచివేస్తున్నారు. అయినా ఢిల్లీ నుంచి పంజాబ్ వరకూ, కర్ణాటకలోని దేవనహల్లి వంటి ప్రాంతాల్లో రైతులు పోరాటాల ద్వారా కొన్ని విజయాలు సాధించారు.

మార్కెట్ నుంచి నిల్వల వరకు మొత్తం సరఫరా వ్యవస్థను నియంత్రించే కార్పొరేట్ వ్యవసాయం వేగంగా విస్తరిస్తోంది. దీన్నే వ్యవసాయ సంక్షోభానికి ఏకైక పరిష్కారంగా చూపుతున్నారు. ఫలితంగా రైతులు తమ భూములను అమ్మడం లేదా లీజుకు ఇవ్వ డం తప్ప మరో మార్గం లేకుండా పోతున్నారు. దీని వల్ల భవిష్యత్తులో తీవ్ర ఆహార సంక్షోభం, విదేశాలపై ఆధార పడే పరిస్థితి తప్పదని తెలిసినా పాలక వర్గాలు ఈ విధానా లను కొనసాగిస్తున్నాయి.

పెట్టుబడిదారీ అభివృద్ధి, దాని సంక్షోభాలు, పేద దేశాల్లో జరుగుతున్న భూమి పరాయీకరణ మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంది. ప్రతి పెట్టుబడిదారీ సంక్షోభ సమయంలో భూమిని మూలధనంగా మార్చే ప్రయత్నాలు వేగం పుంజుకుంటాయి. 'భూమి సాగు చేసేవారికే' వంటి నినాదాలను, భూ సంస్కరణల డిమాండ్లను పెట్టుబడిదారీ వర్గాలు తమ మేధావుల ద్వారా ఎగతాళి చేస్తున్నాయి. పరిశ్రమలు, భారీ నీటి ప్రాజెక్టులు, గనుల తవ్వకాల పేరుతో గ్రామాలు ఖాళీ చేయడం, అడవులు నాశనం చేయడం మనం చూశాం. కార్పొరేట్లకు అనుకూలంగా అడవులు, సారవంతమైన భూములు కబ్జా చేయడానికి పార్లమెంటులో చట్టాలు తీసుకొస్తున్నారు. ఇటీవలి కాలంలో సౌర విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో కూడా విలువైన వ్యవసాయ భూములు 'తిరస్కరించలేని పవర్ ఆఫ్ అటార్నీ' లీజుల ద్వారా కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్తున్నాయి. తక్కువ ధరలకు భూములు కొనడం లేదా లీజుకు తీసుకోవడం ద్వారా పెట్టుబడిదారీ శక్తులు రైతులను నష్టపరుస్తున్నాయి. ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, వాస్తవంగా ఉపాధి అవకాశాలు చాలా స్వల్పంగానే ఉంటున్నాయి.

చివరిగా... పెట్టుబడిదారీ అభివృద్ధి మోడల్‌లో భూమి స్వాధీనం ఒక మౌలిక ప్రక్రియ. ప్రత్యేక ఆర్థిక మండలాల (ఎస్‌ఈజెడ్‌లు) పేరుతో లక్షల ఎకరాల భూమి రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీల నుంచి కార్పొరేట్లకు బదిలీ అవుతోంది. పర్యావరణ సంక్షోభాలకు కూడా భూమి పరాయీకరణనే పరిష్కారంగా చూపుతూ, సౌర ప్రాజెక్టులు, గనుల ప్రైవేటీకరణ ద్వారా కొత్త సంక్షోభాలను సృష్టిస్తున్నారు. చిన్న రైతుల్లో 86 శాతం మందిని వ్యవసాయం నుంచి తొలగించాలన్న లక్ష్యంతో మార్కెట్ మొత్తాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. ఒకవైపు ప్రజా బ్యాంకుల నుంచి కార్పొరేట్లు తీసుకున్న లక్షల కోట్ల రుణాలను రద్దు చేస్తూ, మరోవైపు వారికి రాయితీలు ఇస్తున్నారు. ఫలితంగా ప్రజల జీవన సంక్షోభం రోజు రోజుకూ తీవ్రమవుతోంది.





డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**ప్రభుత్వాల సహకారంతో కార్పొరేట్లు లక్షల ఎకరాల భూమిని ప్రైవేటు ఎస్టేట్లు, కార్పొరేట్ ఫార్ములు, ప్రైవే టు అడవులు, ప్రయివేటు జంతు సంరక్షణ కేంద్రాలు ("జూ" పార్క్‌లు) గా మార్చుకుంటున్నారు. భూ సేకరణ చట్టాల పేరుతో రైతుల భూములను బల వంతంగా స్వాధీనం చేసుకుంటూ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఏజెంట్‌లా పనిచేస్తోంది. దీనికి ఎదురు నిలిచిన రైతులను అణచివేస్తు న్నారు. అయినా ఢిల్లీ నుంచి పంజాబ్ వరకూ, కర్ణాటకలోని దేవనహల్లి వంటి ప్రాంతాల్లో రైతులు పోరాటాల ద్వారా కొన్ని విజయాలు సాధించారు.**

# వారణాసి విడుదల తేదీ ఇదే...

## ప్రకటించిన రాజమౌళి






సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న పాన్-వరల్డ్ మూవీ 'వారణాసి' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని రాజమౌళి ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించాడు. ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 07 2027న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలిపాడు. ఉగాది, గుడి పడ్వా వంటి పండుగలతో పాటు అంబేద్కర్ జయంతి, శ్రీరామనవమి వంటి వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఈ తేదీని లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. పురాణాల నేపథ్యంతో కూడిన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నాడు. అంతేకాకుండా, భారతీయ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఈ చిత్రాన్ని 1.43:1 IMAX ఫార్మాట్‌లో చిత్రీకరిస్తుండటం విశేషం. రాజమౌళి మార్క్ ప్రమోషన్లు ఇప్పటి నుంచే మొదలవ్వడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను సృష్టిస్తుందోనని సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## 16 ఏళ్లలోపు పిల్లలపై సోషల్ మీడియా బ్యాన్ చేయండి

### ప్రధాని మోదీకి సోనూ సూద్ విజ్ఞప్తి!



పిల్లల భవిష్యత్తు మరియు పెరుగుతున్న డిజిటల్ వ్యసనంపై బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. 16 ఏళ్లలోపు పిల్లలపై సోషల్ మీడియా నిషేధం విధించాల్సిన అవసరం ఉందంటూ ఆయన చేసిన సోషల్ మీడియా పోస్ట్ అందరినీ ఆలోచింపజేస్తోంది. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో పిల్లలు భోజనం చేస్తూ కూడా ఫోన్లు స్క్రోలింగ్ చేస్తున్నారని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు సైతం పట్టించుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇది మన భవిష్యత్తు కాకూడదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను దూరం చేయడం తక్షణ అవసరమని సోనూ సూద్ పేర్కొన్నారు.

## రజినీకాంత్ - కమల్ హాసన్ మల్టీస్టారర్‌పై మళ్లీ ఊపందుకున్న టాక్..

### సీన్‌లోకి కొత్త డైరెక్టర్ ఎంట్రీ



ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట్ కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు స్ట్రాంగ్ టాక్ వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ - కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాతే ఈ భారీ మల్టీస్టారర్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. రజినీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అది కేవలం సినిమా మాత్రమే కాకుండా ఒక చరిత్రగా నిలుస్తుందన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి చిన్న వార్త కూడా భారీ చర్చకు దారి తీస్తోంది. అయితే ప్రస్తుతం ఇవన్నీ కేవలం రూమర్స్‌గానే ఉండగా, ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.



## ఓటీటీలోకి 'నారి నారి నడుమ మురారి'

### స్ట్రీమింగ్ ఎప్పుడంటే

చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి 'సంక్రాంతి విన్నర్'గా నిలిచింది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ చిత్ర డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమాను ఫిబ్రవరి 4 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోస్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రంలో సాక్షి వైద్య, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటించారు. వెన్నెల కిశోర్, సత్య, సునీల్, నరేష్‌ల కామెడీ ట్రాక్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించగా, శ్రీవిష్ణు అతిథి పాత్రలో మెరిసి సర్ ప్రైజ్ ఇచ్చారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గౌతమ్ (శర్వానంద్) ఒక ఆర్కిటెక్ట్. తను పనిచేసే ఆఫీసులోనే నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో పడతాడు. వీరిద్దరి ప్రేమాయణం సాఫీగా సాగుతున్న క్రమంలో, అదే ఆఫీసుకు టీమ్ లీడర్‌గా గౌతమ్ మాజీ ప్రేయసి దియా (సంయుక్త మీనన్) ఎంట్రీ ఇస్తుంది. అయితే అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న గౌతమ్ జీవితం ఈ ఇద్దరు భామల మధ్య ఎలా నలిగిపోయింది? తన గతాన్ని ప్రస్తుత ప్రేయసికి ఎలా దాచాడు? చివరకు గౌతమ్ ఎవరిని చేరుకున్నాడు? అనే అంశాలను దర్శకుడు హిలేరియస్ కామెడీతో మలిచారు.

# బెల్లంపల్లిలో ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు



**వాస్తవం, బెల్లంపల్లి, జనవరి 30:**
బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి బార్ అసోసియేషన్‌లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జె. ముఖేష్, ఎన్నికల అధికారి, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌ను అత్యంత పకడ్బందీగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారి శివకుమార్ స్పష్టం చేశారు.







# ఫైనల్లో అల్కరాస్

## మారథాన్ మ్యాచ్‌లో జ్వెరెవ్ ఓటమి..

కొత్త ఏడాదిలో మొదటి గ్రాండ్‌స్లామ్‌లో కార్లోస్ అల్కారాస్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అదరగొడుతున్న ఈ టాప్ సీడ్ పురుషుల సింగిల్స్ సెమీస్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు చెక్ పెట్టాడు. అలాఅనీ జ్వెరెవ్ అలవోకగా తలవంచలేదు. స్పెయిన్ కెరటానికి ముచ్చెమటలు పట్టించిన అతడు.. ఐదు గంటల 27 నిమిషాల పాటు పోరాడాడు. కానీ, చివరకు క్లాస్ ఆటతో చెలరేగిన అల్కరాస్‌ను విజయం వరించింది. ఓపెన్ ఎరాలో చిన్న వయసులోనే నాలుగు గ్రాండ్‌స్లామ్స్ ఫైనల్ చేరిన ఆటగాడిగా అల్కరాస్ రికార్డు నెలకొల్పాడు.నిరుడు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోనూ చెమటోడ్చిన అల్కరాస్‌కు ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ రూపంలో కఠిన ప్రత్యర్థి ఎదురయ్యాడు. అప్పుడు సిన్నర్‌ను ఓడించేందుకు ఐదు గంటలు కష్టపడిన అతడు.. జ్వెరెవ్‌ను మట్టికరిపించేందుకు ఐదు గంటల 27 నిమిషాలు తీసుకున్నా డు. దూకుడైన ఆటతో జర్మనీ కుర్రాడికి





షాకిస్తూ వరుసగా రెండు సెట్లు గెలి చిన అల్కరాస్.. నిర్ణయాత్మక సెట్‌ను ఒక్క పాయింట్‌తో కోల్పోయాడు. దాంతో.. నాలుగో సెట్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది.దాదాపు ఐదున్నర గంటలు ప్రేక్షకులను అలరించిన ఈ మారథాన్ మ్యాచ్‌లో 6-4, 7-6, 6-7, 7-6, 7-5తో అల్కరాస్ విజేతగా నిలిచాడు. రెండో సెమీఫైనల్లో తలపడుతున్న జన్నిక్ సిన్నర్ , నొవాక్ జకోవిచ్‌లో ఒకరితో అతడు ఫైనల్ ఆడనున్నాడు. ఓపెన్ ఎరాలో అత్యంత చిన్నవయసు(22 ఏళ్లు)లోనే నాలుగు గ్రాండ్‌స్లామ్స్ ఫైనల్ చేరిన ఆటగాడిగా అల్కరాస్ రికార్డు సృష్టించాడు. 1993లో జిమ్ కొరియర్ పేరుతో ఉన్న రికార్డును ఈ యంగ్ సంచలనం బద్ధలు కొట్టాడు.

# ఆకట్టుకున్న దక్షిణ భారత సైన్స్ ప్రదర్శన

**దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనలో “సేవ్ ది చిల్డ్రన్” విద్యా రంగంలో ఫలితాలు సాధించిన ప్రయోగాల ప్రదర్శన!**

**హైదరాబాద్:** తెలగాణ రాష్ట్ర విద్యా శాఖ ఈ జన వరి నెలలో నిర్వహించిన దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనలో దక్షిణ భారత రాష్ట్రాలైన తెలంగాణ రాష్ట్రంతో బాటు ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు , కర్ణాటక, కేరళ మరియు పుడిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని సైన్స్ రంగంలో ఎన్నో వినూత్న ప్రయోగాలను ఆవిష్కరించారు . ఈ ప్రదర్శన 19-23 జనవరి వరకు ఓ విశాలమైన గాడియాన్ అను ప్రైవేట్ పాఠశాల ప్రాంగణం కొల్లూరు, హైదరాబాద్ నగరంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనతో సాంకేతిక విద్య , స్టెమ్ , వాతావరణ కాలుష్యం , నీరు, వ్యవసాయం వంటి ఎన్నోన్నో రంగాలలో విద్యార్థులు తమ ఉపాధ్యాయుల సహకారంతో ఎన్నో వినూత్న ప్రయోగాలను ఆవిష్కరించి ఎన్నో బహుమతులను ఆయా రాష్ట్రాలు చేజిక్కుంచుకున్నాయి. ఈ సైన్స్ ప్రదర్శన వలన విద్యార్థుల్లో ఆసక్తి, విషయ పరిజ్ఞానం, భాగస్వామ్యం, పరిశోధన , విభిన్నంగా యోచించడం మరియు నూతన ప్రయోగాలతో సైన్స్ ప్రయోగాల వైపు పయనించేలా విద్యార్థులకు ఎంతో మంచి అవకాశం సైన్స్ ప్రదర్శన కల్పించిందని విద్యార్థులు , ఉపా ధ్యాయులు, సందర్శించిన తలిదండ్రులు రాష్ట్ర విద్యా శాఖను మరియు సమర్థవంతంగా నిర్వహించిన ఎస్ ,సి .ఆర్ .టిని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా శాఖతో టెక్నికల్ భాగస్వామ్యంతో పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా వారి వినూత్న ప్రయోగాలను స్టాల్ ద్వారా ప్రదర్శించారు . సేవ్ ది చిల్డ్రన్ -బాల్ రక్షా భారత్ విద్య- మరియు వివిధ రంగాలలో దేశవ్యాప్తంగా ముఖ్యముగా దక్షిణ భారత దేశంలో ప్రభుత్వ భాగస్వామ్యంతో చేస్తున్న కృషిని మరియు మంచి ఫలితా లు అందించిన వినూత్న ప్రయోగాలను వివరంగా ప్రదర్శించడమే కాక సందర్శించిన ప్రతి వారికి వివరంగా విశదీకరించారు. స్టెమ్ ఆధారిత విద్య , పూర్వ ప్రాథమిక విద్య , 21 వ శతాబ్దపు నైపుణ్యాలు, మొబైల్ లెర్నింగ్ సెంటర్లు, పూర్వ ప్రాథమిక విద్య కొరకు ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న రిసోర్స్ కేంద్రాలు, సైబర్ మరియు పాఠశాల భద్రత, తెలంగాణ -ఆంధ్ర రాష్ట్రాల్లో రచించిన వర్క్ బుక్కులు, ఈ మధ్యనే కర్ణాటకలో విద్యాశాఖ సౌజన్యంతో విద్యార్థుల అభ్యసనకు సులభమైన విధానం కొసం 1-5 మరియు 6-8 తరగతుల విద్యార్థుల కోసం తయారుచేసిన ద్విభాషా నిఘంటువు, ఆంధ్ర ప్రదే శ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో రచించిన పాఠశాల భద్రతా మాడ్యూళ్ళను, కరికులంను ప్రదర్శించారు, ఈ కార్యక్రమ వివరాలు తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ మరియు టెక్నాలజీ మంత్రి దామోదర రాజా నర్సింహ , మెదక్ పార్లమెం ట్ సభ్యులు ఎమ్ .రఘునందన్ రావు విద్యార్థులను , ఉపాధ్యాయులను, స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ సేవ్ ది చిల్డ్రన్ సంస్థను జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రంతో అభినందించారు. అనంతరం రాష్ట్రాన్ని సందర్శించిన శాంతను చక్రవర్తి , సి.ఈ ఓ, సేవ్ ది చిల్డ్రన్ (బాల్ రక్షా భారత్ ) ను రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ బాల్ రక్షా భారత్ విద్యా రంగాల్లో మరియు టెక్నికల్ భాగస్వామిగా చేస్తున్న కృషిని ప్రత్యేకంగా విద్యాశాఖ కార్యాలయంలో అభినందించారు. ఈ ప్రదర్శనను డాక్టర్ నవీన్ నికోలస్, ఐ.ఏ .ఎస్, కమిషనర్ మరియు డైరెక్టర్, పాఠశాల విద్యా శాఖ వారు ఆవిష్కరించగా, జి.రమే ష్, డైరెక్టర్ , రాష్ట్ర విద్యా పరిశో ధన శిక్షణా సంస్థ తెలంగాణ మరి యు అధికార బృందం ఈ ప్రదర్శ నను నిర్వహించింది . సేవ్ ది చిల్డ్రన్ (బాల్ రక్షా భారత్ ) తరపున మల్లాడి శ్రీనగేష్, టెక్నికల్ అడ్వైసర్, ఎడ్యుకేషన్, దక్షిణ భారత ప్రతినిధి సారథ్యం వహించగా సంస్థ ప్రతినిధులు తెలంగాణా రాష్ట్రంతో బాటు దక్షిణ భారత రాష్ట్రాల నుం డి సంపత్, అశ్విన్, ప్రేమ లత, అనుష్కగీత పాల్గొన్నారు.







